# ప్రశ్న

"ఏయ్!"

"ఏయ్! సావిత్రీ! లే!"

బద్ధకంగా ఒత్తిగిల్లింది సావిత్రి.

"ఏయ్! నీకింకా నిద్ర వదల్లేదా? లే!"

వీపుమీద చరిచిన దరువుకి ఉలిక్కిపడి లేచింది. సావిత్రి.

"నీ నిద్రే కాని, బాబుని టాయిలెట్ చేసి స్కూలుకి ఎప్పుడు పంపిస్తావ్! తిండం.... పడు కోవడమే కాని ఇంకేం పని లేదా?" కసురు కున్నాడు భర్త.

సావిత్రి మౌనంగా లేచి కాలకృత్యాలు తీర్చు కుంది.

తొమ్మిది అయ్యేసరికి భర్త ఆఫీసుకు పరుగందుకున్నాడు.

ఆఫీసుకు వెళ్లే లోపల స్నానానికి...కారేజికి... టిఫెన్‌కి..... వంతులవారీ భర్తతో చివాట్లు తింది సావిత్రి. అతను ఎన్ని అన్నా నోరు మెదపలేదు. మెదపదు కూడా. సావిత్రి పతివ్రత!

బాబుకు స్నానం చేయించింది.

"అమ్మా! ఇవేళ మా స్కూల్లో ఆటలు ఆడి స్తారు"

"నువ్వు బాగా ఆడాలి బాబూ!"

"నేను ఆడతా కాని, ఆ రాజేష్ లేడూ! రౌడీ వెధవ! నన్ను ప్రక్కకు నెట్టేసి గెలిచేస్తాడు."

"నువ్వూ నెట్టేసి గెలవాలి కదా!"

"అమ్మో, తప్పు కదా!"

"తప్పని ఎవరన్నారు?"

"మా టీచర్ అన్నారు. గాంధీ తాతని ఎవరో ఒక చెంప మీద కొడితే రెండో చెంప చూపించా రట కదా! అలా శాంతంగా వుంటే మనకే అంత పేరొస్తుంది కదా!"

"రాదు బాబు! కలబడ్డ వాడి మీద మనం తిరగబడకపోతే పిరికి వెధవ... చేతకాని చవట అంటారు. ఈ రోజులలో తిరగబడితేనే తిండి దొరుకుతుంది బాబూ!"

"ఆ! మరి నువ్వు తిరగబడవేం?"

"నేనా" ఆశ్చర్యపోయింది సావిత్రి.

"మరి నాన్న నిన్ను రోజూ కొడతారుగా! మరి నువ్వు కూడా నాన్నని కొట్టవేం?"

బాబు అమాయకపు ప్రశ్నకు సమాధానం దొరక్క అవాక్కయింది సావిత్రి.

తిరగబడితే కాని బ్రతకలేని ఈ లోకంలో భర్తంటే బాధించేవాడని, భార్య బాధితురాలని ఎలా... ఎలా సమాధానం చెప్పగలుగుతుంది?

—ఇందూ రమణ

# నెత్తుటి శాపం

"డాక్టరాంటీ..." ఆప్యాయంగా పిలిచాడు పుట్టుకతోనే అవిటివాడైన ఏడేళ్ల శ్రీను తన తల్లికోసం వచ్చిన ఆమె ఫ్రెండ్ భారతిని.

"ఏంటి బాబు?"

"నా కాలు ఎప్పటికీ సరి కాదా ఆంటీ?"

"......." మాట్లాడలేదు భారతి.

"టి.వి.లో గేమ్స్ చూస్తున్నప్పుడు నాకు కూడా కపిల్‌దేవ్ అంతటి బౌలర్‌ని కావాలని, టెండిల్ అంతటి టెన్నిస్ ఆటగాణ్ణి కావాలని అనిపిస్తుంది. సైన్ సినిమాలు చూస్తున్నప్పుడు పెద్దయ్యాక ఇన్‌స్పెక్టర్‌ని కావాలని అనిపిస్తుంది."

దీనంగా చెప్పాడు శ్రీను.

"......"

"నా కాలు పుట్టుకతోనే ఇలా ఎందు కయ్యింది ఆంటీ?"

జాలిగా అడిగాడు భారతి జవాబివ్వక పోయేసరికి.

"అందుకు కారణం......." కోపంతో నాలుక చివరికి వచ్చిన మాటలని మింగేసి లోపల అనుకుంది. "దగ్గరి సంబంధం చేసుకుంటే పిల్లలికి అంగ వైకల్యంవచ్చే అవకాశం వుందని నేను చెప్పినా, పెద్దవాళ్లకి ఎదురు చెప్పలేక పోయిన మీ అమ్మ, మెట్రిక్ మూడుసార్లు తప్పిన మీ నాన్న. తన మరదలి కంటే అందగత్తె లెవ్వరూ తనని పెళ్లి చేసుకోరని వొప్పుకున్నారు. దగ్గరి సంబంధమని మీ అమ్మమ్మ యిష్టపడితే, కట్నం మివ్వక్కర్లేదని మీ తాత చంకలు గుద్దుకున్నాడు. వాళ్లందరూ కలిసి నువ్వు పుట్టక ముందే నీ ఆశలని చంపేశారు బాబూ!"

"ఏమిటాంటీ?" అడిగాడు శ్రీను భారతి తన మాటలని మధ్యలోనే ఆపేసినందుకు.

"ఏమి లేదు బాబు!" అని శ్రీను తల నిమిరి, వెళ్లిపోయింది డాక్టర్ భారతి తన స్నేహితురాలిని కలవకుండానే.

— ఎం. నాని

'ట్రింగ్ ... ట్రింగ్ ... ట్రింగ్ ... ట్రింగ్' ఫోను అగ్నిమాపక యంత్రమువలె ఆగక మ్రోగెను.

'హలో'

'రాజీయేనా?'

'ఓహో! తమరా? ఉష శ్రీగారి ఉపన్యాసమునకని చెప్పి ఉమర్ షరీఫ్ చిత్రరాజమునకు ఉడాయించెడు శ్రీవారితో రాజీకి ఏ భార్య ఒప్పుకొనును?'

'శబ్ద చమత్కారములకిది సమయము కాదు. 'చెవిలో పువ్వు' వ్రాతబల్లపై ఉన్నదేమో త్వరగా చూడుము.'

'ఉదయమెప్పుడో దేవతార్చన వేళ పెట్టుకొనిన వాడిపోయిన పువ్వును గురించి ఏమంత ఆందోళన?'

'చేతులెత్తితిని. సూటిగా మాటాడుము.'

'కాళులొత్తుట ద్వాపర మర్యాద. చేతులెత్తుట కలియుగ పద్ధతియా?'

'అహో! విసిగింపకుము. సమయమునకు రచన అందీయలేదని ఇక్కడ నన్ను శర్మగారు ముక్క చీవాట్లు పెట్టుచున్నారు.'

'ఏమని?'

'ఏమండీ పావనిశాస్త్రిగారూ! మీరు రచనలు చేసి పాఠకులకును, చేయకయే చేసి తెచ్చితినని మాకును పూవులు పంచుచుంటిరే' అని చమత్కరించు చున్నారు.

'బాబాయిగారికి నేను 'సిఫారసు' చేయుదునా?'

'సరిసరి చాలుగాని ఇంటిలో ఎక్కడైనను పడిన దేమో వెదకి చెప్పుము. నిన్న సాయంత్రమున సాపు వ్రాసి నా 'చేతి పెట్టె'లో పెట్టినట్లు బాగుగా గురుతు. ఇపుడు కనిపించుటలేదు.'

'ఇల్లంతయు వెదకితిని. కనబడలేదు. పాముల



బుట్ట వంటి మీచేతి పెట్టెనే మరొకసారి తిరుగ ద్రోడుడు.'

'చూచితిని. లేదు. ఇప్పుడేమి చేయవలెను?'

'ఇల్లు కదలని ఆడుదానను. నేనేమి చేయుగలను? మీరే ఏదో ఉపాయమును ఆలోచించుకొనుడు.'

ఆ విషయం ఆమె భర్తకి తెలిసింది. తన భార్య కోసం ప్రాణత్యాగానికి సిద్ధపడిన ఆ బ్రాహ్మణుని జూసి

### కొలత

"హత్య జరిగిన ప్రదేశానికి నువ్వు ఎంత దూరంలో నిల్చున్నావ్?" అడిగాడు లాయర్.

"ఎనిమిదడుగుల పదకొండు అంగుళాలు."

"అంత ఖచ్చితంగా ఎలా చెప్పగలవు?"

"ఇలాంటి అర్థం లేని తెలివి తక్కువ ప్రశ్నలు అడుగుతారని ఊహించి ముందే కొలిచాను."

— కె.వి.ఎం.ఆర్ (కాకినాడ)

శిష్య : ఊరివారి సొమ్ము నీవెలా ఆనపడేవయ్యా?
గురు : చక్కదనంగా వుంటే చెప్పరాదా?
శిష్య : అయితే, మీరు వన్ను ...
గురు : (దరువు -)

కొమ్మో పూవుల రెమ్మో - బంగారు బొమ్మో
మరుని శరమ్మో లేక//
తళుకో మరువంపు మొలకో, రతిచేతి చిలుకో
ముద్దుల కలికో లేక //కొమ్మో//
ఇంతో, వెన్నెల కాంతో - వెలుల మేల్ బంతో
మదనుని దంతో లేక //కొమ్మో//

శిష్య : మా యయ్యవారికి వెర్రి పట్టిపోయెనయ్యో!!
గురు : ఓరీ! వెర్రి కాదురా! ఆ వస్తువు స్వభావమే. ఎట్లానంటే, చెప్పెద వినరా—

శ్లోకం : రహః ప్రచార కుశలా
మృదు గద్గద భాషిణీ
కంకం నారీవ కురుతే
రక్తం రక్తాంతలోచనా!!

ఆ వస్తువు స్వభావమే నిత్యచాతుర్యమున్నూ, సౌందర్యమున్నూ, మరిన్ని ఆ స్త్రీ యెటువంటిదంటే మృదువైన గద్గద గళ స్వరముతో మాట్లాడుతుంటే, అటువంటి దాన్ని చూస్తే ఎవరు మోహించక యుందురురా?

ఇంకా చెప్పెద వినరా —
"స్త్రీతి నామాపి సంహ్లాది"

జోన్ను
నిజం!



ముకుందం ఓ ఆఫీసుకెళ్లి అడిగాడు ప్యూన్‌ను-
"ఇక్కడ గుర్నాథంఅనే అతనుపనిచేస్తున్నాడా?"
"చెయ్యరండీ!" బదులిచ్చాడు ప్యూను.
"అరె! ఇక్కడే వున్నాడన్నారూ?!" ఆశ్చర్యంగా అడిగాడు.
"పనిచెయ్యడన్నాగానీ లేడన్నానా?!" వినుక్కున్నాడు ప్యూను.

- ఎ.జి.మణి (చిత్తూరు)

యెంత జపము చేస్తూ వున్నగాని, యెంత తపం చేస్తూ వున్నగాని, యెంత సమాధిలో వున్నాగాని, యెంత నిష్ఠగా వున్నాగాని "స్త్రీ"యనే రెండు అక్షరాలు వింటే, అదంతా విడిచిపెట్టి, ఆమె మీద మనస్సుపోరుచున్నది. మనస్సుకు వికారము పుట్టుచున్నది. మరి నెట్లానంటే, విలాసాల చేత ప్రకాశించుచుండే కనుబొమ్మలు కలిగిన షు వంటి స్త్రీని జూచి యెవరి మనస్సు వికారము పుట్టకయుండురా!

శిష్య : అవునవును ఎవ్వరికి వికారం పుట్టకయుందును. ముఖం శ్లేష్మాగారం, తదపి శశాంకేనతులితం స్తనౌ మాంస గ్రంథీ కనకకలశా. నిత్యుపమితౌ!! శ్లేష్మమయమయినటువంటి ముఖాన్ని చూచి చంద్ర బింబముతో సరిపోల్చుచున్నారు. మాంస వికారమైన



సతి దాన శూరంలో ఒక ఘట్టం

స్తనాలు చూచి బంగారు కలశాలనుచున్నారు. మూత్ర పురీషాల చేత తడిసినటువంటి పిరుదులను చూచి ఏనుగు శిరస్సుతో పరిచేయుచున్నారు. ఇటుల చెప్ప. వారికి మీకు వెర్రి పట్టిందంతే. వినవయ్యా, గురుస్వామి స్త్రీయనేదే సంశయాల కంతా సుడివంటిది. అవినయాల కంతా ఇల్లైన టువంటిది. సాహసాని కంతా పట్నం వంటిది. దోషాల కంతాను సమీప భూమి. కపట శతసహస్రాలు కలిగినది. భ్రష్టత్వానికి స్థానము వంటిది. మోక్షద్వారానికి విఘ్నం వంటిది. ఇటువంటి స్త్రీతో మనకెందుకయ్యా?

ద్విపద : వినవయ్యా నామాట విప్రవరేణ్య
మనకేల నేడు ఈ మానిని గొడవ
వద్దు యీ మోహంపు వాదు చాలించు
పొద్దాయె ఇంటికి పదవయ్య స్వామి.

ఇంటికి పదవయ్య మీ ఇల్లాలుగారు ఎదురుచూస్తూ వుంటారు..

గురు : ఇంకా ఇల్లు ఏల? వాకిలేల? సంసార మేల? ఇల్లాలు ఏమిటికిరా?

దరువు :

ఇల్లాలి గొడవేలరా ఓ శిష్య ఇంటి గొడవింకేలరా
మొల్ల సుగంధిపై మోహ మొచ్చే నీవేళ//
మగువ నెడబాయ నా మనసు రాదురా
వేలిమి ఇక వేల వేద శాస్త్రము లేల//
పసలేని బ్రహ్మానంద పదము నేనొల్లనురా
సశరీర స్వర్గ ఫలము సమకూడు దీనివల్ల//

శిష్య : స్వామి మా వంటి బుద్ధిలేని వారికి మీ వంటి పెద్దలు గదా బుద్ధి చెప్పవలసినది. మీరే ఇట్లా స్త్రీని చూసి మోహిస్తే మీ పెద్దతనానికి మాటవచ్చునే!

గురు : వినరా వెర్రి చిన్నవాడా, మా పెద్దతనానికి కొదవ యేమి? మా కంటె పెద్దలైనమువంటి వారికి స్త్రీని చూస్తే ఇంద్రియ నిగ్రహం సడలలేదే — మా కనంగా నేమి? చెప్పెద వినరా —

శ్లోకం :

విశ్వామిత్ర పరాశర ప్రభృతయో వాతాంబు పర్ణాశనా
స్తేపి స్త్రీ ముఖ పంకజం సులలితం దృష్ట్వైవమోహం
గతాః//

ఇక మోలాటివారికి ఇంద్రియ నిగ్రహం సాధ్యమా? ఇక యిప్పుడు నా స్థితి ఎలా వుందంటే, ఆ స్త్రీ మేడ మీద చూసినా అదే! వెనుక చూచినా అదే! ముందు చూచినా అదే! ఏ త్రోవ చూచినా అదే! నన్ను ఇంటికి రమ్మన్నావే! ఎటుల వత్తురా! శిష్యా! దానివద్దకు పోయి పూర్వోత్తర మడిగి రారా!

శిష్య : స్వామీ! నావల్ల కాదు!
గురు : అడిగి రారా! పోరా!!

(బతిమలాడుతాడు)

శిష్య : (అయిష్టంగా) సరి, మంచిది.
(మాతంగ కన్యను చూచి)

జాలిపడి భార్యనే దానం చేశాడు. అప్పుడు జ్ఞానోదయమయిన ఆ బ్రాహ్మణుడు దానం పుచ్చుకోలేదు.



ఓసీ! వినవె! నీవు దయ్యమో! భూతమో! పిశాచివో!
మనిషివో! నీ పూర్వోత్తరాలు మా గురువులుగారు
అడిగి రమ్మనిరి. నాతో తెలియజెప్పవే!!
(భాగవతులవారిని చూచి)
వినరయ్యా! భాగవతులవారు, ముమ్మాటు పిలిచితిని
నాతో పలుక లేదు. మీరు సాక్షి.
నా మీద నేరము లేదు. నేను పోవుచున్నాను మీరు సాక్షి.
శిష్య : (గురువు వద్దకు పోయి)
కం. : నేనడిగిన మాటాడక
మానిని కోపంబు తోను
మనసియ్యకయె పోనాడె నన్ను —
దేవర, తామె అడుగంగ వలయు
తరుణి వితంబున్
గురు : వినరా శిష్యా! నీ వడిగితె మాట్లాడక పోయెనే, నేపోయి మాటాడించెద
చూడరా!
దర్వు : సకల శోభనమస్తు, సంతతాభివృద్ధి రస్తు
వికచకమలనేత్రా, వినవె నా మాటా //సక//
నీదునూరి పేరేమి! నీదు పేరేమి
నీదు జాతియు నేమి నెలత దెలపవె //సక//
నెలత నీ రూపము, చూచి సంతసించితినె,
తెలియ బల్కవె నాతో కలికి నీ వితము //సక//
మాతంగ స్త్రీ దరువు -
అంటరానీ వారామయ్య, ఓ బాపనయ్యా
మమ్మంటినపుడె మీ కంటేనయ్యా!! //అ//
శిష్యుడు : శివశివ! నారాయణ! ఇక్కడి కేల వచ్చితిమయ్యా! ఇవతల రావయ్య. నీ వేదాలేంది? నీ శాస్త్రాలేంది? పురాణాలేంది? నీవు పెద్దవాడవని నీ దగ్గరకు చదువుకోవస్తే నీవు నెడి మాలల్లో గలిసి, నీ యాచారమంతా విడిచి పెట్టి మాలదానితో మాటాడుచున్నావే. అది మాలదని చెప్పచున్నదే! దానితో మాట్లాడితే నీ బ్రాహ్మణీకమే పోయెనే! నీ వెర్రిగాల రావయ్యా.
గురు : దరువు —



అదే నాటకంలో ఒక దృశ్యం

> స్త్రీని స్త్రీగా గౌరవించడం కంటె స్త్రీ ఎక్కువగా ఏమీ కోరదు. —బోసీ
>
> మనిషి చేసిన ఎటువంటి మంచి పనైనా ఎప్పుడూ మంచి ఫలితాలనే ఇస్తుంది. —గాంధీ

అంటరాని వారంటి వగ్నివైతివి,
నీ అంటె కావలనని యాసించినానె
శిష్య : వినవయ్య గురుస్వామి. అంటరానివారిని అగ్నివంచు చెప్పచున్నావె, అంటితే నీ బ్రాహ్మణీకమే పోయెనే.
మాతంగ స్త్రీ : దరువు -
చేర రావలదయ్య సేవించెదనయ్య
పారేల వచ్చెదవయ్య, బాపనయ్య //అంట//
గురు : దరువు —
జంటగ కడ జాతంటివి నీ జాతి
సకల జాతులకు పై జాతి గదటనె //
మా.స్త్రీ : దరువు —
దూరాన నిలువయ్య, దుడుకు మానవయ్య
వారులు గట్టే మాదిగ వారమయ్యా//
గురు : దరువు —
మాదిగ వారని మాటలాడితి వేల
మాదిగ నిను చేయు, నా మనసు కోరునే//
శిష్య : వినవయ్యా అయ్యావారు, మాదిగవారిని చాతుర్యంగా తనదిగా చేసుకొను చున్నావే, నీవున్ను మాదిగగా పోయదవు రావయ్యా.
గురు : వినవె ఓ భామామణి. నీ చక్కదనంబు చూచితె,
కన్నుల పండువుగా నున్నది. నీ పాదాలయందు లత్తుక
పూయుదువో, నీ యొక్క చేతులయందు బంగారు
కంకణాలు ధరింతువో, నీ కొప్పు ముడుతువో
యెట్లా యూడిగము చేతువో చెప్పవే.
మా.స్త్రీ : వినవయ్యా బాపనయ్యవారు, మా సర్వాంగమును చూస్తె మహాహీనముగా నుందును. మీ వంటి పెద్దలకు మరియాదగాదు.
దరువు :
బమ్మనయ్యావారీలాగు బ్రతిమాలుదురా
బమ్మా లెత నేసమూ, ఈనమూ గాదా //ఓ బ//
బిసబిస మెట్లను గూర్చి - పిసికిన సేతులు సూసి
పసరుల నంజాల మెసవి-పసగల నామేను సూసి //బమ్మ//
కల్లు దావి వరవట్లు గట్టిన నా పెదవి సూసి
యెలమిగనే లాహిరిచే నెర్రనై నా కన్నులు సూసి//బమ్మ//
శిష్య : వినవయ్యా అయ్యవారూ, దానికి కలిగిన బుద్ధి నీకు లేకపోయనే. నీ వెర్రిగాల రావయ్యా.
మా.స్త్రీ : ద్విపద :
విను బాపనయ్య నా విన్నపంబొకటి
తనువస్థిరము చూడ, ధర్మమే స్థిరము
పాయక ధరనైన బ్రహ్మాండమైన
మోయవచ్చును ఇదె మోయరాదెందు
కులహీనురాల, నా గొడవ నీ కేల
తలపక యింటికి తరలిపోవయ్యా.
శిష్య : (పోదము రమ్మని పిలచును కాని గురువు రాదు)

ముగింపు వచ్చేవారం